



నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
బుధవారం
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

# భారీ ఎత్తున యువగళం
# నవశకం సభ

**- తొలిసారిగా ఒకే వేదికపై చంద్రబాబు, పవన్, లోకేశ్, బాలకృష్ణ, అచ్చెన్నాయుడు -ముగిసిన నారా లోకేశ్ యువగళం పాదయాత్ర**







### -భోగాపురం వద్ద పోలేపల్లి గ్రామంలో భారీ బహిరంగ సభ -మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు సభ

విశాఖపట్నం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్ : 'రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా టీడీపీ అగ్రనేత నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర పూర్తయిన సందర్భంగా బుధవారం భోగాపురం మండలం పోలేపల్లి వద్ద భారీ విజయోత్సవ సభ నిర్వహిస్తున్నారు. ఈ యువగళం-నవశకం బహిరంగ సభ రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పనుందని టీడీపీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సభకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తో పాటు ఇరు పార్టీలకు చెందిన అగ్రనేతలు హాజరుకానున్నారు.ఇరు రాష్ట్రాల నుంచీ లక్షలాది మంది టీడీపీ అభిమానులు పెద్ద ఎత్తున తరలిరానున్నారని ప్రచారం జరుగుతోంది. వైసీపీపై ఉన్న వ్యతిరేకత ఈ సభ ద్వారా తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెలియజెప్పాలని టీడీపీ భావిస్తోంది. ఈ భారీ సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. యువగళం-నవశకం సభ మిగతా 2లో

### జగన్‌కు సీఎం పదవి
## తన కేసుల మాఫీ కోసమే

**అధికారులూ.. తీరు మార్చుకోండి ధన్యులవుతారు**
**మానేటి సభ నుండే తెదేపా ఎన్నికల శంఖారావం.**
**జీ మంత్రి, టిడిపి సీనియర్ నేత నక్క ఆనంద్ బాబు..**



పార్వతీపురం, డిసెంబర్ 19,మేజర్‌న్యూస్: జగన్మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవి తనపై ఉన్న కేసులు మాఫీ కోసం తప్ప రాష్ట్ర అభివృద్ధికి కాదని 11 ఈడీ కేసుల్లో ఆర్థిక నేరారోపణలు ఎదుర్కొంటున్న ఏకైక ముఖ్య మంత్రి జగన్ అని మాజీ మంత్రి సీనియర్ తెదేపా నాయకులు నక్కా ఆనందబాబు ఎద్దేవా చేశారు. మంగళవారం పార్వతీపురం మిగతా 2లో

### యువగళం సభను అడ్డుకొనేందుకు
## సర్కారు యత్నం!

**బెడిసికొట్టిన కుట్ర**
**సభా ప్రాంగణం వద్ద పండుగ వాతావరణం**

### నవశకం సభ నుంచే
## ఎన్నికల శంఖారావం

**యువగళం ముగింపు సందర్భంగా**
**పోలిపల్లిలో భారీ బహిరంగ సభ**
**హాజరుకానున్న టీడీపీ నేతలతో పాటు**
**జనసేనాని పవన్ కళ్యాణ్**

విశాఖపట్నం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్ :టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు అనుహ్య స్పందన వచ్చిందని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన గృహంలో మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం యువగళం పాదయాత్రకు అనేక ఇబ్బందులు పెట్టారన్నారు. యువగళం పాదయాత్రలో లోకేష్ ప్రజలతో మమేకం అయ్యారని తెలిపారు. 97 నియోజకవర్గాల్లో యువగళం పాదయాత్ర జరిగిందని... అన్ని వర్గాల నుంచి అనూహ్య స్పందన వచ్చిందన్నారు. రేపు నెల్లిమర్ల నియోజకవర్గం పోలిపల్లిలో నవశకం పేరుతో భారీ బహిరంగ సభ జరగనుందని... సభకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన మిగతా 2లో

## అన్ని దారులు పోలిపల్లి వైపే

**కథనోత్సాహంతో కదులుతున్న టీడీపీ-జనసేన శ్రేణులు**
**ఇదే వేదిక నుండి ఎన్నికల శంఖారావం పూరించనున్న అధినేతలు**



నెల్లిమర్ల/పోలిపల్లి,డిసెంబర్ మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యం గా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర దిగ్విజయంగా పూర్తైన సందర్భంగా బుధవారం నిర్వహించనున్న యువగళం-నవశకం బహిరంగ సభ రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పనుంది. ఈ సభకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో పాటు ఇరు పార్టీలకు చెందిన అతిరథ మహారథులు హాజరుకానుండటంతో యావత్ ఆంధ్రప్రదేశ్ చూపు విజయనగరం జిల్లా, పోలిపల్లి వద్ద జరిగే బహిరంగ సభపై పడింది. రాష్ట్ర చరిత్రలో నభూతో నభవిష్యతి అనే చందంగా ఈ సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. యువగళం-నవశకం సభ మిగతా 2లో



## స్టిక్కర్ల ప్రభుత్వాన్ని సాగనంపాలి..!

**కేంద్ర డబ్బుతో వైసీపీ గొప్పలు చెబుతోంది -పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి**



విశాఖపట్నం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్ : కేంద్ర పథకాలకు స్టిక్కర్లు వేసుకుని తామే ప్రజలకు సంక్షేమం అందిస్తున్నట్టుగా బిల్డప్ ఇస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు అంతా సిద్దంగా ఉండాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పిలుపునిచ్చారు. ఎంవీపీలోని గాదిరాజు ప్యాలెస్‌లో మంగళవారం జరిగిన బీజేపీ శక్తి కేంద్ర ప్రముఖులు, పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశంలోనూ, అంతకు ముందు నిర్వహించిన విలేకరుల సమావేశంలోనూ ఆమె మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఇతోధికంగా సాయమందిస్తోందని అయితే ఈ వైసీపీ ప్రభుత్వం మాత్రం అంతా తామే సంక్షేమం అందిస్తున్నట్టు గొప్పలు చెప్పుకుంటోందని ఆరోపించారు. ప్రతీ కేంద్ర పథకానికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫోటో పెట్టుకుని ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటన్నారు. అందుకే కేంద్రం అందిస్తున్న సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనిమిగతా 2లో

### ప్రభుత్వ ఆస్తులను కాపాడుదాం

**ధర్మాన కృష్ణ చైతన్య**



2 లో

### శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో
### ధర్మప్రచార మాసోత్సవాల ప్రారంభం



2 లో

### 'ప్యాకేజీ' ముసుగులో..
## 'వాసుపల్లి'పై తిరుగుబాటునా..!

**ప్రలోభాలకు దాసోహమవ్వడంతోనే అసమ్మతి గళమా?-తెరవెనుక పన్నాగంతో టార్గెట్‌లో దక్షిణం 'గణేష్'!-అభివృద్ధిలో సహకరించడంలేదంటూ.. ఏకపక్ష నిర్ణయాలంటూ అసమ్మతివాదుల గళం**
**పదవులు టీడీపీ నుంచి వచ్చినవారికేనా అంటూ నేపం?-అసమ్మతివాదులు ఏ ఏ పార్టీల నుంచి వచ్చారనేది ప్రశ్నార్థకమేనట**





(సూర్య బ్యూరో-విశాఖపట్నం)

విశాఖ నగరంలో వైసీపీకి బలంగా వున్న నియోజకవర్గం విశాఖ దక్షిణం మాత్రమే. అటువంటి నియోజకవర్గంలో అసమ్మతి గళం అధికమైంది. ఈ అసమ్మతి గళం వెనుక ప్రలోభాలతో పాటు ప్యాకేజీల పంపకాల వ్యూహం కూడా వుందనే వాదన బలంగా వినిపిస్తోంది. తెరవెనుక వ్యూహకర్త ఆదేశాలతో పార్టీని రోడ్డుకు ఈడ్చుతున్నారనే వాదన లేకపోలేదు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌ను లక్ష్యంగా చేసుకుంటూ.. తెరవెనుక వ్యూహకర్త స్వార్ధ పన్నాగంలో చిక్కారు పార్టీకి చెందిన ఇద్దరు 'గ్రేటర్' సభ్యులనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌కు వైసీపీ టిక్కెట్‌ను రాకుండా చేయడమే వ్యూహంగా వుందనే వాదన వినిపిస్తోంది. అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ అంటూ ప్రారంభించిన అసమ్మతి వాదుల సమావేశం.. చివరికి వాసుపల్లిని లక్ష్యంగా చేసుకున్నారనే అభిప్రాయం కూడా వుంది. వైసీపీలో లోపించిన క్రమశిక్షణతోనే.. పార్టీకి చెడ్డపేరు తెచ్చే విధంగా పలువురు స్వార్ధ ప్రయోజనకారులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. మంగళవారం నగరంలోని ఓ హొటల్‌లో వైసీపీ కార్పొరేటర్లతో పాటు మద్దతు తెలిపిన కార్పొరేటర్లు సమావేశమయ్యారు. ఇందులో కార్యనిర్వాహకులుగా కార్పొరేటర్లు ఉరికూటి నారాయణరావుతో పాటు చెన్నా జానకిరామ్ వ్యవహరించగా.. మిగిలిన కార్పొరేటర్లలో టీడీపీ నుంచి వచ్చిన కొడిగుడ్ల పూర్ణిమా, స్వతంత్ర అభ్యర్ధిగామిగతా 2లో

# భారీ ఎత్తున యువగళం-నవశకం సభ

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు జరగనుంది. రాష్ట్రం నలుమూలల నుండి ప్రజలు అందుబాటులో ఉన్న వాహనాలతో సభా ప్రాంగణానికి మంగళవారం నుంచే ఇప్పటికే చేరుకుంటున్నారు. ఇందుకోసం టీడీపీ 5 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. ఇవిగాక ప్రైవేటు బస్సులు, లారీలు, కార్లు, ఇతర వాహనాల్లో టీడీపీ అభిమానులు సభా స్థలికి చేరుకుంటున్నారు. ఈ వేదికపై నుండి ఇరు పార్టీల అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఎన్నికల శంఖారావాన్ని పూరించనుండటంతో దీనిపై రాష్ట్ర, జాతీయ మీడియా కూడా ఆసక్తిని కనబరుస్తున్నాయి. ఇప్పటికే పెద్దఎత్తున మీడియా ప్రతినిధులు విశాఖపట్నానికి చేరుకున్నారు. చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ ఒకే వేదికపై మాట్లాడటం ఇదే ప్రథమం. 110 ఎకరాల సువిశాల ప్రాంగణంలో సభ జరగనుంది. 8 అడుగుల ఎత్తు, 200 అడుగుల పొడవు, 100 అడుగుల వెడల్పుతో వేదిక సిద్ధమైంది. వేదికపై సుమారు 600 మంది ఆసీనులు కానున్నారు. సభా వేదిక ఎదురుగా వీఐపీలు కూర్చుంటారు. సభ వీక్షించేందుకు కుర్చీలు, ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు.

రాష్ట్రం నలుమూలల నుండి సభకు వచ్చే ప్రజలను తరలించడానికి విశాఖపట్నం, విజయనగరం రైల్వే స్టేషన్ల వద్ద ప్రత్యేక రవాణా సౌకర్యం కల్పించారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుండి వచ్చే వాహనాలకు రెండు చోట్ల, విశాఖ వైపు నుండి వచ్చే వాహనాలకు రెండు చోట్ల భారీ పార్కింగ్ లు సభకు ఇరువైపులా ఏర్పాటు చేశారు. పోలేపల్లి వద్ద సభ నిర్వహిస్తున్న సందర్భంగా ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఫ్లెక్సీలు, స్వాగత తోరణాలతో చేసిన ఏర్పాట్లతో పరిసర ప్రాంతమంతా పసుపుమయమైంది. విశాఖపట్నం-విజయనగరం మధ్య కట్టిన భారీ కటౌట్లు, జెండాలతో ఆ ప్రాంతమంతా పసుపు జాతరను తలపిస్తోంది.

# తన కేసుల మాఫీ కోసమే

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బోనెల విజయ్ చంద్ర అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో దివాలా తీసింది అని కేవలం విపక్ష నేతల పై వ్యవస్థలను అడ్డం పెట్టుకొని అక్రమ కేసుల బనాయింపుపై ఆధిపత్యం సాధించిందని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి 53 రోజులు పాటు జైల్లో పెట్టి పైశాచిక ఆనందాన్ని పొందాలి తప్ప కనీసం ఒక్క ఆధారం చూపించలేకపోయారని తెలిపారు. ఆరు కోట్ల కుంభకోణంలో జయలలిత శశికళలకు జైలు శిక్ష పడగా 43 వేల కోట్ల ఆర్థిక నేరగాడికి రానున్న రోజుల్లో జైలు తప్పదని జోస్యం చెప్పారు. లోకేష్ యోగలం పాదయాత్ర , తమ నాయకుడి బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాలతో ప్రజల్లో తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ మద్దతును చూసి ఓర్వలేక కుటీల రాజకీయ ఎత్తనాలకు జగన్ పూనుకొని చివరికి న్యాయం గెలిచి ప్రజల్లో జగన్ అబాస్ పాలయ్యారని అన్నారు. రానున్న ఎన్నికల్లో పులివెందులలోనే జగన్కు పరాభవం తప్పదని అందుకు ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలే ఉదాహరణని చెప్పుకొచ్చారు. అధికారులు అధికార పక్షానికి కొమ్ముకాస్తూ అడ్డుగోలుగా గుడ్డిగా ముందుకు పోతున్నారని వారికి భవిష్యత్తు అర్థం కావడంలేదని తీరు మార్చుకోకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని గుర్తించి ముసులుకోవాలని సూచించారు.యువగల ముగింపు సభను జయప్రదం చేయండి... ఇంచార్జ్ విజయచంద్ర.. నారా లోకేష్ యువకులం పాదయాత్ర ముగింపు సభ విశాఖపట్నం జిల్లా పోలిపల్లి గ్రామంలో భారీ ఎత్తున జరగనుందని నియోజకవర్గ నలుమూలల నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాదయాత్ర అడ్డుకునేందుకు ఆది నుండి అధికార పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు,అధికారులను అడ్డం పెట్టుకుని నానా ప్రయత్నాలు చేసినప్పటికీ మొక్కవోని ధైర్యంతో తెదేపా శ్రేణులు ఎన్ని ఆటంకాలకి చలించకుండా కేసులు సైతం బెదరకుండా దీటుగా నిలబడి విజయవంతం చేశారని అది తెలుగుదేశం పార్టీ తీరు అని అన్నారు. ముగింపు సభ సాక్షిగా రానున్న ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తుందని టిడిపి, జనసేన మిత్రపక్షాలవిజయాన్ని ఇక ఎవరు ఆపలేరని మెజారిటీ ప్రజల ఆశీస్సులు మాపై ఉన్నాయని ఇప్పటికే పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయని అన్నారు. ముగింపు సమావేశానికి అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, బాలకృష్ణ, జనసేన ని పవన్ కళ్యాణ్ తదితర ఉద్దండులు హాజరవుతున్నారని సభను విజయవంతం చేయాలని మరోమారు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బోళ్ళ వెంకటరమణ, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ అధ్యక్షులు మన్నవ సుబ్బారావు, నియోజకవర్గ నాయకులు గొట్టాపు వెంకట్ నాయుడు, బార్నాల సీతారాం, మజ్జి వెంకటేష్, కొల్లి తిరుపతిరావు బోన్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## నవశకం సభ నుంచే

# ఎన్నికల శంఖారావం

(మొదటి పేజీ తరువాయి)

అధినేత పవన్ కళ్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పార్టీ సీనియర్ నేతలు హాజరవుతున్నారన్నారు. నవశకం సభ నుండే ఎన్నికల సంఖారావాన్ని పూరించబోతున్నామని తెలిపారు. 2024 జరిగే ఎన్నికల్లో టీడీపీ - జనసేన ప్రభుత్వం రాబోతుందని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి హామీలు అమలు చేయడంలో విఫలం అయ్యారన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలపై తాము చర్చకు సిద్ధమన్నారు. ఎన్నికల ముందు విశాఖకు వస్తానని సీఎం హడావిడి చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు రెడీగా ఉన్నారన్నారు. టీడీపీ - జనసేన కాంబినేషన్ సూపర్ డూపర్ హిట్ అవుతుందని.. మళ్లీ చంద్రబాబే సీఎం అవుతారని గంటా శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలను సీఎం జగన్ అన్ని విధాలా దోచుకున్నారని అన్నారు. అన్ని హామీలను నెరవేర్చామని చెప్పుకుంటున్న వైసీపీ మేనిఫెస్టోలోని 98 శాతం హామీలు అమలు చేయలేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# స్టిక్కర్ల ప్రభుత్వాన్ని సాగనంపాలి..!

(మొదటి పేజీ తరువాయి

బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పేద ప్రజలను వైసీపీ ప్రభుత్వం ధగా చేసిందని, రుషి కొండను బోడి గుండుగా మార్చారంటూ తీవ్ర స్వరంతో వైసీపీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు ఇళ్లు పేరుతో టిడ్కో ఇళ్ళ పై వైసీపీ ప్రభుత్వం రుణం తీసుకుంటే బ్యాంకుల నుండి నోటీసులొస్తున్నాయంటే వైసీపీ ప్రభుత్వం పేద ప్రజలను పచ్చిమోసం చేస్తోందని అలాంటి వారికి అండగా బిజెపి ఉంటుందన్నారు. రాష్ట్రం లో ప్రధాన ప్రతిపక్షం బిజెపి మాత్రమేనని, ప్రజల పక్షాన బిజెపి మాత్రమే నిలబడిందన్నారు. విశాఖలో రైల్వే జోన్ కార్యకలాపాలు కు కనీసం రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించకుండా బిజెపి పై బురద జల్లే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. సంస్థాగతంగా బీజేపీని పటిష్టం చేయడానికి రాష్ట్ర పర్యటన సాగుతోందని, ఇప్పటి వరకు 20 జిల్లాలు పూర్తి చేసామన్నారు. ఈ సందర్భంగా రాజకీయ స్థితి గతులు అధ్యయనం, కేంద్రం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చెబుతూ ధైర్యంగా వెళుతున్న ఎకైక పార్టీ బిజెపి మాత్రమేనని చెప్పారు. విశాఖలో ఇఎస్ఐ హాస్పిటల్ నిర్మాణానికి సమీక్ష నిర్వహించామని, బిజెపీతో విశాఖకు విడదీయరాని అనుబంధం ఉందన్నారు. ఎన్ ఎస్ ఎన్ రెడ్డి బిజెపి మేయర్ గా పని చేశారని, విశాఖ అభివృద్ధి కి బిజెపి మాత్రమే వారసులమని పేర్కొన్నారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి హయాంలో అభివృద్ధి రహదారులు నిర్మాణం జరిగిందని, తాజాగా అనేక కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఐఐఎం, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం, నైపుణ్యం అభివృద్ధికి స్కిల్ డెవలప్మెంట్ తో పాటు నైపుణ్యం శిక్షణకు భోజనం వసతి ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. ఈకార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నర్సింహారావు, బీజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, సెయిల్ డైరెక్టర్ సాగి కాశీ విశ్వనాథ్ రాజు, జిల్లా అధ్యక్షుడు రవీంద్ర, మాజీ ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్ రాజు, ఎం. నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# యువగళం సభకు వెళ్లకుండా సర్కారు యత్నం

విశాఖపట్నం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్ : సభకు జనం రాకుండా చేసేందుకు ప్రభుత్వం అన్ని అడ్డంకులు సృష్టిస్తున్నప్పటికీ రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు అందుబాటులో ఉన్న వాహనాలతో సభా ప్రాంగణానికి ఇప్పటికే చేరుకుంటున్నారు. ఇందుకోసం టీడీపీ 5 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. ఇవిగాక ప్రైవేటు బస్సులు, లారీలు, కార్లు, ఇతర వాహనాల్లో టీడీపీ అభిమానులు సభా స్థలికి చేరుకుంటున్నారు. దీంతో సభను విజయవంతం కాకుండా చేయాలనుకున్న ప్రభుత్వ కుట్ర బెడిసికొట్టింది. ఈ వేదికపై నుండి ఇరు పార్టీల అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఎన్నికల శంఖారావాన్ని పూరించనుండటంతో దీనిపై రాష్ట్ర, జాతీయ మీడియా ఆసక్తిని కనబరుస్తున్నాయి. ఇప్పటికే పెద్దఎత్తున మీడియా ప్రతినిధులు విశాఖపట్నానికి చేరుకున్నారు.

సభా ప్రాంగణ ఏర్పాట్లు...

చంద్రబాబు, లోకేశ్, పవన్ కళ్యాణ్ ఒకే వేదికపై మాట్లాడటం ఇదే ప్రథమం. పెద్దఎత్తున ఇరు పార్టీల శ్రేణులు హాజరవనున్న నేపథ్యంలో 110 ఎకరాల విశాల ప్రాంగణంలో సభ జరగనుంది. 8 అడుగుల ఎత్తు, 200 అడుగుల పొడవు, 100 అడుగల వెడల్పుతో వేదిక సిద్ధమైంది. వేదికపై సుమారు 600 మంది ఆసీనులవనున్నారు. సభ ఎదురు వీఐపీలు కూర్చుంటారు. సభ వీక్షించేందుకు కుర్చీలు, ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. రాష్ట్ర నలుమూల నుండి సభకు వచ్చే ప్రజలను తరలించడానికి విశాఖపట్నం, విజయనగరం రైల్వే స్టేషన్ల వద్ద ప్రత్యేక రవాణా సౌకర్యం కల్పించారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుండి వచ్చే వాహనాలకు 2, విశాఖ వైపు నుండి వచ్చే వాహనాలకు 2 భారీ పార్కింగ్ లు సభకు ఇరువైపులా ఏర్పాటు చేశారు. ఈ నవశకం బహిరంగ సభ ఈ దశాబ్దపు అతిపెద్ద వేడుక కావడంతో టీడీపీ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. సుదూర ప్రాంతాల నుండి వచ్చే కార్యకర్తలు, అభిమానుల కోసం సభా ప్రాంగణం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

సభాప్రాంగణం వద్ద పండుగ వాతావరణం

పోలిపల్లి వద్ద సభ నిర్వహిస్తున్న సందర్భంగా ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఫ్లెక్సీలు, స్వాగత థోరణాలతో చేసిన ఏర్పాట్లతో పరిసర ప్రాంతమంతా పసుపుమయమైంది. విశాఖపట్నం-విజయనగరం మధ్య కట్టిన భారీ కటౌట్లు, జండాలతో ఆ ప్రాంతమంతా పసుపుజాతరను తలపిస్తోంది.

# అన్ని దారులు పోలిపల్లి వైపే

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు జరగనుంది.

బెడిసికొట్టిన సర్కారు కుట్ర

సభకు జనం రాకుండా చేసేందుకు ప్రభుత్వం అన్ని అడ్డంకులు సృష్టిస్తున్నప్పటికీ రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు అందుబాటులో ఉన్న వాహనాలతో సభా ప్రాంగణానికి ఇప్పటికే చేరుకుంటున్నారు. ఇందుకోసం టీడీపీ 5 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. ఇవిగాక ప్రైవేటు బస్సులు, లారీలు, కార్లు, ఇతర వాహనాల్లో టీడీపీ అభిమానులు సభా స్థలికి చేరుకుంటున్నారు. దీంతో సభను విజయవంతం కాకుండా చేయాలనుకున్న ప్రభుత్వ కుట్ర బెడిసికొట్టింది. ఈ వేదికపై నుండి ఇరు పార్టీల అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఎన్నికల శంఖారావాన్ని పూరించనుండటంతో దీనిపై రాష్ట్ర, జాతీయ మీడియా ఆసక్తిని కనబరుస్తున్నాయి. ఇప్పటికే పెద్దఎత్తున మీడియా ప్రతినిధులు విశాఖపట్నానికి చేరుకున్నారు.

సభా ప్రాంగణ ఏర్పాట్లు...

చంద్రబాబు, లోకేశ్, పవన్ కళ్యాణ్ ఒకే వేదికపై మాట్లాడటం ఇదే ప్రథమం. పెద్దఎత్తున ఇరు పార్టీల శ్రేణులు హాజరవనున్న నేపథ్యంలో 110 ఎకరాల విశాల ప్రాంగణంలో సభ జరగనుంది. 8 అడుగుల ఎత్తు, 200 అడుగుల పొడవు, 100 అడుగల వెడల్పుతో వేదిక సిద్ధమైంది. వేదికపై సుమారు 600 మంది ఆసీనులవనున్నారు. సభ ఎదురు వీఐపీలు కూర్చుంటారు. సభ వీక్షించేందుకు కుర్చీలు, ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. రాష్ట్ర నలుమూల నుండి సభకు వచ్చే ప్రజలను తరలించడానికి విశాఖపట్నం, విజయనగరం రైల్వే స్టేషన్ల వద్ద ప్రత్యేక రవాణా సౌకర్యం కల్పించారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుండి వచ్చే వాహనాలకు 2, విశాఖ వైపు నుండి వచ్చే వాహనాలకు 2 భారీ పార్కింగ్ లు సభకు ఇరువైపులా ఏర్పాటు చేశారు. ఈ నవశకం బహిరంగ సభ ఈ దశాబ్దపు అతిపెద్ద వేడుక కావడంతో టీడీపీ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. సుదూర ప్రాంతాల నుండి వచ్చే కార్యకర్తలు, అభిమానుల కోసం సభా ప్రాంగణం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

సభాప్రాంగణం వద్ద పండుగ వాతావరణం

పోలిపల్లి వద్ద సభ నిర్వహిస్తున్న సందర్భంగా ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఫ్లెక్సీలు, స్వాగత థోరణాలతో చేసిన ఏర్పాట్లతో పరిసర ప్రాంతమంతా పసుపుమయమైంది. విశాఖపట్నం-విజయనగరం మధ్య కట్టిన భారీ కటౌట్లు, జండాలతో ఆ ప్రాంతమంతా పసుపుజాతరను తలపిస్తోంది.పొడిగింపు చేశారని, ఉద్యోగులకు సేవ చేస్తూనే, రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆమె పదవి పొడిగింపు పట్ల వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.వి.వి.సత్యనారాయణ, ఉప ప్రధాన కార్యదర్శి జి.పి.రావు, అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీధర్, విజయనగరం జిల్లా కార్యదర్శి విష్ణు, విశాఖ జిల్లా అధ్యక్ష / కార్యదర్శిలు టి.ఎస్.రావు, మధు, నాయకులు ఎస్.వి.రావు, సాంబాబు, అప్పలరెడ్డి పలువురు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ ఆస్తులను కాపాడుదాం

నరసన్నపేట,డిసెంబర్19(మేజర్‌న్యూస్):నరసన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర్లోని బోర్డు బంగ్లా స్థలాన్ని మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన్న కృష్ణ చైతన్య. విలువైన ప్రభుత్వ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడవలసిన బాధ్యత అందరిపైనా ఉందని, ఈ స్థలాన్ని ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా, ప్రభుత్వానికి ఆదాయం వచ్చేపద్ధతిలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారం అందిస్తానని, మండల పరిషత్ తీర్మానం చేసి కలెక్టర్ పంపిస్తే, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని బీసీ సెల్ జోనల్ ఇన్చార్జ్, డాక్టర్ కృష్ణ చైతన్య అన్నారు. బోర్డు బంగ్లా వివాదాస్పద స్థలాన్ని మంగళవారం మధ్యాహ్నం నరసన్నపేట యువ నాయకులు డాక్టర్ ధర్మాన్న కృష్ణ చైతన్య, ఎంపీడీవో మధుసూదన్ రావు, ఈవోలతో కలిసి పరిశీలించారు. జిల్లా పరిషత్ కు సంబంధించిన ఈ ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం జరగడానికి అవకాశం ఇవ్వరాదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి మధుసూదన్ రావు, పంచాయతీ ఈవో సవర చిన్నారావు ఎంపీపీ ఆరంగి మురళీధర్, పిఎసిఎస్ అధ్యక్షులు పొన్నాన దాలినాయుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్, ఉప సర్పంచ్ సాసుపల్లి క్రిష్ణ బాబు తోపాటు వార్డు సభ్యులు, ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

.............................2

# బంగారమ్మ పదవి కాలం పొడిగింపు



విశాఖపట్నం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) విజయనగరం జోనల్ చైర్ పర్సన్ శ్రీమతి గదల బంగారమ్మ పదవీకాలం రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన జి.ఓ.ఎం.ఎస్. నెంబర్ 83 ద్వారా తెలియచేసింది. ఈమె 2021 అక్టోబర్ 10 న చైర్ పర్సనగా ప్రమాణ స్వీకారం చేశారు. గడిచిన రెండు సంవత్సరాల పదవి కాలంలో విజయనగరం జోన్ సమర్థవంతంగా లాభాల బాట పటిస్తూ, డిపో మేనేజర్ స్థాయి నుండి క్రింది స్థాయి ఉద్యోగుల వరకు స్నేహ పూర్యక సంబందాలు నెలకొల్పారు. ఇటీవల పాడేరు లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రత్యేకంగా పాల్గొని, పర్యవేక్షణ చేశారు. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు తమపదవి పొడిగింపు పై ఆమె స్పందింస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తమపై ఉన్న నమ్మకం తో పదవి పొడిగింపు చేశారని, ఉద్యోగులకు సేవ చేస్తూనే, రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆమె పదవి పొడిగింపు పట్ల వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.వి.వి.సత్యనారాయణ, ఉప ప్రధాన కార్యదర్శి జి.పి.రావు, అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీధర్, విజయనగరం జిల్లా కార్యదర్శి విష్ణు, విశాఖ జిల్లా అధ్యక్ష / కార్యదర్శిలు టి.ఎస్.రావు, మధు, నాయకులు ఎస్.వి.రావు, సాంబాబు, అప్పలరెడ్డి పలువురు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# 'వాసుపల్లి'పై తిరుగుబాటునా..!

(మొదటి పేజీ తరువాయి)

విజయం సాధించి పార్టీలో చేరిన విల్లూరి భాస్కరరావు, వైసీపీకి చెందిన కార్పొరేటర్లలో అప్పలరత్నం(కొండమ్మ), బిపిన్ జైన్, ఆళ్ళ లీలావతిలు కూడా పాల్గొన్నారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ నుంచి వైసీపీలో చేరిన వారిలో ఉరికూటి నారాయణరావుతో పాటు అప్పలరత్నం వుండగా.. దాదాపు మూడేళ్ళ పాటు వైసీపీకి దూరంగా వుంటూ.. కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీలో యాక్టివ్‌గా మారి.. చివరిలో పార్టీ టిక్కెట్ దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందిన విల్లూరి భాస్కరరావు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాగా... అసలు విషయానికి వస్తే... విశాఖ దక్షిణంలో ప్రజలతో సత్సంబంధాలను 'వాసుపల్లి' మరింత మెరుగుచేసుకుంటున్నారనడంలో ఎటువంటి సందేహం లేదు. అన్ని సర్వేలు కూడా ఆయన పేరునే ఎన్నికల అభ్యర్థిగా బరిలోకి సూచిస్తున్నాయి. ఎందుకంటే... వాసుపల్లి గణేష్‌కుమార్ వైసీపీ పరమైన ఇమేజ్‌తో పాటు తన స్వంత ఇమేజ్‌ను కూడా అత్యధికంగానే పెంచుకున్నారు. ఈ కారణంగానే.. వివిధ సంస్థలతో పాటు వైసీపీ అంతర్గతంగా జరిపిన సర్వేల్లో కూడా... టిక్కెట్ విషయంలో వాసుపల్లి గణేష్‌కుమార్ పేరు ముందుందనే వాదన బలంగా వినిపిస్తోంది. ఇదిలావుండగా... వాసుపల్లిపై అసమ్మతి గళం వినిపించడం వెనుక పెద్ద పన్నాగమే వుందనే అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు పార్టీలోని కొందరు. ఈ అనుమానం బలపడే విధంగానే మంగళవారం ఓ హోటల్‌లో 'గ్రేటర్' సభ్యులు సమావేశమైనట్టు తెలుస్తోంది. ఆ సమావేశంలో చర్చకు తీసుకొచ్చిన అంశాల్లో అభివృద్ధి ఒకటి.. టీడీపీ నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత మరొకటి. అభివృద్ధి అంశంలో జీవీఎంసీ పరంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ సిఫార్సు చేసిన పనులు కంటే... ఆయా వార్డు సభ్యులు ప్రతిపాదించిన పనులకే పెద్దపీట వేస్తున్నారనే జగమెరిగిన సత్యమే. మరొకటి అంశం టీడీపీ నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత అనేది. ఎదుట వారిపై ఆరోపణలు చేసేముందు... ఆరోపణలు చేసు సభ్యులు ఏ పార్టీ నుంచి వలస వచ్చారనేది కూడా కొలమానమనే వాదన వినిపిస్తోంది. ఇద్దరు కాంగ్రెస్ నుంచి, ఒకరు టీడీపీ నుంచి, కొత్తగా ఎన్నికైన మరొక సభ్యుడు కాంగ్రెస్ నుంచి, మరొకరు వైసీపీకి దూరంగా వుండి, తరువాత యాక్టివ్ అయిన వారున్నట్టు పార్టీలోని సీనియర్ సభ్యులు చెబుతున్నారు. మంగళవారం సమావేశమైన వారిలో పూర్తి స్థాయిలో వైసీపీలో కొనసాగిన వారిలో ఆళ్ళ లీలావతి శ్రీనివాస్, మాసిపోగు మేరీ జోన్స్‌లు మాత్రమే వున్నట్టు ఆ పార్టీలోని సీనియర్లే చెబుతున్నారు. అసలు ఎందుకు అసమ్మతి గళం వినిపిస్తున్నారనే అంశంపై పార్టీ నాయకత్వం నిఘా పెట్టినట్టు తెలుస్తోంది. ఇప్పటికే వివిధ సమాచారాన్ని సేకరించడం జరిగిందనే వాదన వినిపిస్తోంది. తెరవెనుక పన్నాగ వ్యూహకర్తను ఇప్పటికే గుర్తించారనే ప్రచారం జరుగుతోంది. అసలు విశాఖ దక్షిణం వైసీపీలో ఏమి జరుగుతుందనే అంశంపై పలువురు ఆసక్తి చూపిస్తున్నట్టు తెలుస్తోంది.

# శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో ధర్మప్రచార మాసోత్సవాల ప్రారంభం



విశాఖపట్నం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్: శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా నాదస్వర వాయిద్యములు, పులివేషాలు, కోలాట నృత్యాల నడుమ మంగళవారం ధర్మప్రచార మాసోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ధర్మప్రచార మాసోత్సవాలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు, దేవాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యన్నారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వచ్చే నెల 18వ తేదీ వరకు ధర్మప్రచార మాసోత్సవములు నిర్వహిస్తారు. ధర్మప్రచార మాసోత్సవములలో భాగంగా హిందూ ధర్మం యొక్క విశిష్టతను, గొప్పతనమును వివిధ ప్రాంతాల్లోని ప్రజలకు తెలియజేసే దేవస్థానానికి చెందిన ప్రచార రథాన్ని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర సమాచార సాంకేతికశాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎమ్మెల్యే వరుదు కళ్యాణి, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణతో కలసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం దేవాలయ ప్రాంగణములో ఏర్పాటు చేయబడిన సభావేదిక పై ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రసంగించారు. హిందూ ధర్మ యొక్క విశిష్టతను మానవతావిలువలు అందులో దేవాలయాల యొక్క పాత్రను గూర్చి సునిశితముగా వివరించారు. ఈ సందర్భంగా దేవస్థానంఏర్పాటు చేసిన ప్రచార రథం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాలలో శ్రీ అమ్మవారి కుంకుమ పూజలు, హిందూ ధర్మం విశిష్టతను తెలియజేసే పారాయణములు, సాహిత్యపురాణ ఇతిహాస సదస్సులు మొదలగు కార్యక్రమములు ఏర్పాటు చేయవలసినదిగా సూచించారు. ఈ కార్యక్రమములో ధర్మప్రచార పరిషత్ డైరెక్టర్ వేదాంతం రాజగోపాలచక్రవర్తి, దేవదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఏం.వి.సురేశ్ బాబు, ఉప కమిషనర్ ఎన్. సుజాత, ఆలయ కార్యనిర్వహణాధికారి కె.శిరీష, ధర్మకర్తల మండలి ఛైర్మన్ కొల్లి సింహాచలం, ధర్మకర్తలు బొదిలపాటి సత్య రూపవాణి, ఎం.ధనలత, బి.వెంకటరత్నం, బి. అనురాధ, ఎస్.సతీష్, వి.మారుతి ప్రసాద్, ఎన్.ఎస్.ఎస్. సుబ్రహ్మణ్యం, ఎస్.సురేష్, ఆలయ ఈఈ సి.హెచ్.వి. రమణ, ఏఈఓ కె.తిరుమలేశ్వర రావు, సహాయ ఇంజనీరు కె.ఎస్.ఎన్. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అల్యూమినియం కార్మికులను

# ప్రభుత్వం ఆదుకోవాలి

## ఏఐటీయూసీ డిమాండ్



**మునగపాక, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** సంక్షోభంలో ఉన్నఅల్యూమినియం పరిశ్రమలను ప్రభుత్వం ఆదుకొని కార్మికులకు ఉపాధి కల్పించాలని ఏఐటియుసి అనకాపల్లి జిల్లా కన్వీనర్ వై .ఎన్ .భద్రండిమాండ్ చేశారు. మునగపాక మండలం వాడ్రాపల్లి ఆవ వద్ద జరిగిన అల్యూమినియం వర్కర్ల వన సమారాధన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో ఉన్న చిన్న అల్యూమిని యం పరిశ్రమలకు ముడిసరుకు కొరత, అల్యూమినియం పాత్రలు వాడకం తగ్గి ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక పరిశ్రమలు మూతపడంతో అందులోని పని చేస్తున్న కార్మికుల ఉపాధి కోల్పోయి వలసలు వెళ్లి కూలి పని చేసుకోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మూతబడిన పరిశ్రమలకు నడవడానికి అవసరమైనముడి సరుకు తదితర ఆర్థిక అంశాలపై రాయతి కూడిన సహాయాన్ని ప్రభుత్వం అందించగలిగితే మనుగడ సాగించి కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగు పడటమే కాకుండా వలసలు నివారించవచ్చునన్నారు. యూనియన్ అధ్యక్ష కార్యద ర్శులు నీల కంఠ శ్యాము, పెంటకోట ప్రసాద్, కోశాధికారి కొండూరి గిరిబాబు సారధ్యంలో జరిగిన సమావేశంలో సీనియర్ అల్యూమినియం కార్మిక నేతలు ఎంపీ రాజు, దివాకర్లు కు సత్కారం చేశారు. సీనియర్ ఎఐ టి యు సి నాయకులు అల్యూమినియం యూనియన్ నేత కొండూరు వీరాచారి మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన యూనియన్కు మజూరి పెంచుకోవడంలో రాష్ట్రంలోనే మొట్టమొదటిగా యూనియన్ నిలిచిందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మాజీ కౌన్సిలర్ తాకాసి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యూనియన్ కు సంఘీభావం తెలిపారు. కార్మిక నేతలు పెంటకోట వాసు, మద్దాల అప్పారావు, శంకర్రావు, కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ జగనన్నను సీఎంగా గెలిపించాలి



**అరకులోయ, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** వచ్చేసాధారణ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపి జగనన్నను మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలిపించాలని అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు చెట్టి.పాల్గుణ కోరారు. నియోజకవర్గం పరిధిలోని అనంతగిరి మండలం, కాశీపట్నంలో వై ఎ పి నీడ్స్ జగన్, డుంబ్రిగుడ మండలం, కొర్ర సచివాలయం పరిధిలో పల్లెకు పోదాం కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు చెట్టి.పాల్గుణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సుపరి పాలన దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత నిచ్చి వినూత్న పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్ కే దక్కుతుందని ఆయన చెప్పారు. గిరిజన అభివృద్ధికి పెద్దపీట వేసి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. మారుమూల గ్రామాల్లో రహదారులు నిర్మించి గిరిజనులకు రవాణా సదుపాయం కల్పించారని, అదేవిధంగా తాగునీటి ఎద్దడితో అల్లాడుతున్న గ్రామాల్లో రక్షిత నీటి పథకాల్ని ఏర్పాటు చేశారని, నివాసగృహాలు లేక తలదాచుకోవడానికి ఇబ్బంది పడుతున్న పేద గిరిజనులకు పక్కా గృహాలు నిర్మించారని, అందకారంలో మగ్గుతున్న గ్రామాల్లో విద్యుత్ వెలుగులు నింపారని, వ్యవసాయ రంగంను గణనీయంగా అభివృద్ధి చేశారని, విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి బడ్జెట్ కేటాయింపులు అధిక ప్రాధాన్యతనిచ్చారని ఆయన వివరించారు. గిరిజన అభ్యున్నతికి పాటుపడుతున్న జగనన్న మళ్ళీ కావాలని, జగనన్నే రావాలన్నారు. ఈనెల 21వ తేదీ గురువారం చింతపల్లికు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని గిరిజన ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలకు శాసనసభ్యుడు చెట్టి.పాల్గుణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడలతో మహిళలకు ఆరోగ్యం

## మహిళా కబడ్డీ పోటీలను ప్రారంభించిన కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం బ్యూరో, డిసెంబరు 19, మేజర్‌న్యూస్:** క్రీడలతో మానసిక శారీరక ఆరోగ్యం వస్తుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు ఫిట్నెస్ చాలా అవసరమని , అందుకోసం వ్యాయామం చేయాలని, అప్పుడప్పుడు క్రీడలు ఆడుతూ ఉండాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ పోటీలను మహిళా పార్క్ నందు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆటల వలన క్రీడా స్ఫూర్తి తో పాటు వినోదం కూడా కలుగుతుందని , మానసికంగా దృఢంగా ఉండడానికి క్రీడలు తోడ్పడ తాయని అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకునే రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. 15 ఏళ్ళు పైబడిన వారంతా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. అన్ని రకాల క్రీడలను మహిళలు ఆడాలని తెలిపారు. మహిళా పార్కు లో మహిళల వ్యాయామాల కోసం అనేక రకాల పరికరాలను కార్పొరేషన్ వారు ఏర్పాటు చేశారని అన్నారు. నగర మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ కబడ్డీ పోటీలలో 8 జిల్లాల నుండి మహిళలు విచ్చేసారని తెలిపారు . ఈ పోటీలలో మొదటి బహుమతిగా 50 వేలు, 2వ బహుమతి గా 40 వేలు, 3వ బహుమతి 30 వేలు, 4వ బహుమతి గా 20 వేలు నగదు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.పి అస్మా ఫరీన్, డిప్యూటీ మేయర్ లయ యాదవ్, ఏ.ఎం.సి చైర్మన్ శశి భార్గవి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# రూ.25లక్షలతో మరింత ఆరోగ్య భరోసా

**చీపురుపల్లి, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకంలో కుటుంబానికి అండగా రూ.25 లక్షలతో ఆరోగ్య భరోసా కల్పించిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందని ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ అన్నారు. పట్టణంలోని జి అగ్రహారం సచివాలయంలో మంగళవారం ఆరోగ్య శ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. పేదలకు మరింత ఆరోగ్య భరోసా కల్పించడంలో భాగంగా రూ.25 లక్షలకు పెంచారని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, పంచాయితీ విస్తరణ అధికారిని అన్నపూర్ణా దేవి, వైద్యాధికారులు అప్పల నాయుడు, వైసీపీ నాయకులు రమణ, కర్రోతు రమణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన విజయవంతం చేయాలి



**అరకులోయ, డిసెంబరు 19, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస జగన్మోహన్ రెడ్డి మన్యం పర్యటనను విజయవంతం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ గిరిజన నాయకులు కోరారు. నియోజకవర్గ కేంద్రం అరకులోయలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అత్యవసరంగా మంగళవారం సమావేశమయ్యారు. నియోజకవర్గస్థాయి వైసిపి సీనియర్ గిరిజన యువనేత, పెదలబుడు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ పాంగి.చిన్నారావు నేతృత్వంలో జరిగిన అత్యవసర సమావేశంలో పలువురు సీనియర్ నాయకులు తమదైన శైలిలో మాట్లాడారు. విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థులకు స్వయంగా తన చేతుల మీదుగా ట్యాబ్ లను అందజేసేందుకు చింతపల్లికు ఈనెల 21వ తేదీ గురువారం విచ్చేస్తున్న ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయాలని వైసీపీ శ్రేణులు, గిరిజనులకు వారు పిలుపునిచ్చారు. సీఎం పర్యటన కార్యక్రమంలో జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, గ్రామపంచాయతీ సర్పంచులు, వివిధ కార్పొరేషన్ల చైర్ పర్సన్లు, కమిటీల ప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పిటిసి శెట్టి. రోషిణిఅశోక్, పెదబయలు ఎంపీపీ. బోండా వరహాలమ్మ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాంగి. చిన్నారావు, సమర్డి.భాస్కరరావు, సమర్డి.రఘునాథ్, పల్టాసింగి.విజయ్ కుమార్, వంతాల. త్రినాధరావు, హరిబారికి.అప్పలరాజు, గుడివాడ.ప్రకాశరావు, దొరియా. ఆనంద్ కుమార్, హెచ్ బి. రామ్ నాయుడు, పట్టాసి.కొండలరావు, బుర్జ.సుందర రావు, కమ్మిడి.అశోక్, సందడి.కొండబాబు, పండోయి. అశోక్ కుమార్, సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపురంలో ఘనంగా ఎంపిపి సూరిబాబు జన్మదిన వేడుకలు



అనకాపల్లి రూరల్, డిసెంబర్ 19, మేజర్ న్యూస్: అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు జనందిన వేడుకలు ఆయన స్వగ్రామమైన గోపాలపురంలో మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వైఎస్సార్సీపీ అక్కిరెడ్డిపాలెం గ్రామ అధ్యక్షులు, పీఏసీఎస్ డైరెక్టర్ నారాపిన్ని ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారథులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా కేక్ కట్ చేసి ఎంపిపి సూరిబాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం అభిమానులు సమక్షంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారపిన్ని ప్రసాద్ మాట్లాడుతూ అమరన్న ముఖ్య అనుచరుడు, అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, అనకాపల్లి మండల జే సీ ఎస్ కన్వీనర్, అనకాపల్లి జిల్లా పంచాయతీ విభాగం అధ్యక్షులు, అనకాపల్లి జిల్లా ఎంపిపి అసోసియేషన్ అధ్యక్షులు, మా అన్నయ్య గొర్లి సూరిబాబు కు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ అమిటి దనలక్ష్మి, మాజీ సర్పంచ్ బోయినపల్లి వెంకటరఘు, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు రాజశేఖర్, నాయకులు అక్కిరెడ్డి శ్రీనివాస్, శ్రీను, గోవింద్, శ్రీనివాసరావు, పాకలపాటి సీతారామ రాజు, తామర్లరాజు, సీరంశెట్టి నాగరాజు, పాకలపాటి కృష్ణంరాజు, బలిరెడ్డి సూరిబాబు, కోరుకొండ దుర్గారావు, బోడి గోవింద, సలాపు నంది, సలాపు శ్రీను, శలాపు సన్యాసిరావు, సలాపు దేముల్లనాయుడు, బోండా అప్పారావు, కణితి గణేష్, పెదపాటి సంతోష్ కుమార్, అక్కిరెడ్డీ మహాలక్ష్మి నాయుడు, రేవెళ్ల గోపి, అరిపాక సురేష్, గొట్టిముక్కల సూర్యనారాయణ రాజు, గొక్కర్లపాటి పేద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# అనకాపల్లి-అల్లూరి

### దేవవరపు లోవరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## స్టడీ మెటీరియల్ పంపిణీ



పాయకరావుపేట, డిసెంబర్ 19 మేజర్‌న్యూస్:దేవవరపు లోవరాజు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మంగళవారం మండలంలోని పాల్తేరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. హైకోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. అతిథులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ట్రస్ట్ సభ్యుల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, యాళ్ళ వరహాలు బాబు, దేవవరపు వెంకటేశ్వరరావు, చిక్కాల శ్రీను, దేవవరపు రఘు, దేవవరపు అర్జున్, గొంతిన చలం, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కొత్త ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేసిన మంత్రి అమర్‌నాథ్



:**అనకాపల్లిరూరల్ డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఆరోగ్యశ్రీ కొత్త కార్డులను గోపాలపురం సచివాలయం పరిధిలో ఉన్న లబ్ధిదారులకు మంత్రి అమర్నాథ్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆరోగ్యశ్రీని అమలు చేస్తున్నది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. వైద్యం కోసం పేదవారు అప్పులు చేయక్కర్లేకుండా పూర్తి వైద్య సహాయం అందించేలా కొత్త ఆరోగ్య శ్రీ విధానాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి రూపొందించారని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొర్లి సూరిబాబు, నారపిన్ని ప్రసాద్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవాలలో పాలుగున్న

### యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు



అచ్యుతాపురం డిసెంబర్ 19 మేజర్ న్యూస్..మంగళవారం అనగా ఈరోజు ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు) మరియు మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) ఏషియన్ పెయింట్స్ వారి ఆర్థిక సహాయంతో అంబుజా సిమెంట్స్ వారి సమక్షంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేశారు ముందుగా అచ్చుతాపురం మండలం గొర్ల ధర్మవరం గ్రామం నందు పసరుమారమ్మతల్లి చెరువును 5 లక్షల 20 వెలు రూపాయలతో పునరుద్దరణ చేసి నీరు నిలుపుటకు వీలుగా డ్యామును నిర్మించారు మరియు జంగులురు గ్రామంలో 16 లక్షల 50 వెలు రూపాయల తో చెరువు పునరుద్దరణ మరియు డ్యాము నిర్మించడమైనది ఈ కార్యక్రమాల్లో అచ్యుతాపురం మండలం ప్రజా ప్రతినిధులు.మండల అధ్యక్షులు దేశం శెట్టి శంకర్ రావు,మండల ఎమ్ పి పి కోన సంధ్య బుజ్జి, జెడ్ పి టి సి లు లాలం రాంబాబు,నర్మల కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు, సర్పంచులు గొర్లి అశ్విని నూకరాజు,కుంద్రపు విమల నాయుడు,రాజాన నాయుడు బాబు, కుంద్రపు సత్యారావు,గండిపోయిన బాపు వెంకట్ ,బలిరెడ్డిశ్రీను, ఎమ్ పి టి సి లు లాలం శ్రీను, లాలం శ్రీను,శనివాడ నువ్వులు నాయుడు,మడక కోటేశ్వరరావు ,గొర్లి నరసింగరావు, దేశం శెట్టి ఈశ్వరరావు,నాయకులు ఏషియన్ పెయింట్ మరియు అంబుజా సిమెంట్ అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ ఏ ఉద్యోగుల ఆందోళన



దుంబ్రిగుడ, డిసెంబర్ 19 మేజర్‌న్యూస్:సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎస్సి ఉద్యోగులు ఈనెల 16 నుంచి చేపడుతున్న పెన్ డౌన్ కార్యక్రమం మంగళవారం నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎస్ఎస్ ఏ ఉద్యోగులు ప్లకార్డులు పట్టుకుని ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ ఉద్యోగుల భర్తీలో వెయిటేజ్ కల్పించాలని, అన్ని పోస్టులకు ఖచ్చితమైన జాబ్ చార్ట్ ఇవ్వాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్టు బేసిక్ లో మార్చడంతో ఉద్యోగ భద్రత కల్పించాలని ప్లకార్డులు పట్టుకుని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎం ఆర్ సి సిబ్బంది, సి ఆర్ ఎం టి సిబ్బంది, కేజీబీవీ, పి టి ఐ , ఐఆర్పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

### అచ్యుతాపురం తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి కార్మికులు వంటావార్పు



అచ్యుతాపురం డిసెంబర్ 19 మేజర్ న్యూస్..అంగన్వాడీలకు వేతనాల పెంపు, గ్రాడ్యుటి అమలు కోసం పిల్లలు ,గర్భిణీ, బాలింతలకు మెరుగైన సేవలు నిధులు పెంపు కోసం గత ఎనిమిది రోజులుగా అంగన్వాడి టీచర్లు ఆయాలు మినీలు నిరవధిక సమ్మె లో భాగంగా ఈరోజు అచ్చుతాపురం తహసిల్దార్ కార్యాలయం ఎదుట వంటావార్పు నిర్వహించి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము మాట్లాడుతూ ఐసిడిఎస్ బలవబతం చేయాలని అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేయాలని గత నాలుగు సంవత్సరాలుగా మంత్రులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగిన పరిష్కారం చేయలేదు శాంతియుతంగా దశలవారీ అ%శీ%దోళన చేసిన ప్రభుత్వ స్పందించలేదు తప్పనిసరి పరిస్థితుల్లో అంగన్వాడి సెంటర్ మూసివేసి సమ్మెలోకి వెళ్లడానికి కారణం ప్రభుత్వం నిర్లక్ష్యమే సమస్యను పరిష్కారం చేయకుండా అంగన్వాడీలపై బెదిరింపులో దిగి అంగన్వాడి సెంటర్లను బలవంతంగా తాళాలు పగలగొట్టి ప్రభుత్వ ఆస్తులను ప్రభుత్వమే ధ్వంసం చేస్తున్నది జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు తెలంగాణ కంటే వెయ్యి అదనంగా ఇస్తామని అమలు చేయలేదు సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం ఖాతరు చేయలేదు నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగిన కార్మికుల జీతాలు పెంచడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదు అంగన్వాడి న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని లేని పక్షంలో అంగన్వాడీ సమస్యలు పరిష్కార అయ్యేంతవరకు సమ్మె ఐక్యంగా నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంగనవాడి యూనియన్ నాయకులు వరలక్ష్మి, బి. జయలక్ష్మి, ఎల్. రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 21న స్కిల్ డెవలప్మెంట్

## పూర్వ విద్యార్ధుల సమావేశం

### - డిప్యూటీ సిఎం బూడికి ప్రత్యేక ఆహ్వానం



దేవరాపల్లి, డిసెంబరు19 ( మేజర్ న్యూస్ ) : ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి, శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఉమ్మడి విశాఖ, తూర్పుగోదావరి, విజయనగరం,శ్రీకాకుళం జిల్లాలలో శిక్షణ పొంది ఉద్యోగాలు చేస్తున్న సుమారు 1000 మంది పూర్వ విద్యార్థుల సమావేశం విశాఖపట్నం హుడా చిల్డ్రెన్స్ థియేటర్ లో ఈ నెల 21 ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అహ్వానితులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.శ్యామ్ ప్రసాద్ మంగళవారం తారువ క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి ఆహ్వానించారు. ఆయన వెంట స్టేట్ మిషన్ మేనేజర్ ఎల్. ప్రసాద్ బాబు, జె.డి.ఎమ్ కళ్యాణి ఉన్నారు.

# 1990 బ్యాచ్ పోలీసుల ఉదారత

### శక్తి పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటుతో ఆర్థిక సహాయం

**అనకాపల్లి రూరల్, డిసెంబర్ 19, మేజర్ న్యూస్:** 1990 సంవత్సరం బ్యాచ్ పోలీసులు తమ తోటి బ్యాచ్ పోలీసులకు, పేద విద్యార్థులకు ఆర్థికంగా సహాయ పడాలనే ఉద్దేశంతో శక్తి పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసి పలువురికి ఆర్థిక సాయం అందజేస్తున్నారు. ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లాకు చెందిన పోలీసు సిబ్బంది ప్రతినెల రూ.500/- వేసుకొని కష్టకాలంలో ఉన్న తోటి వారిని, పేద విద్యార్థులను ఆదుకోవాలని సదుద్దేశ్యంతో అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతున్న ఏఎస్సై లు పి గోవిందు, ఈ అప్పారావు, హెడ్ కానిస్టేబుల్స్ కె.ఎల్.నూకేశ్వర రావు, ఎన్.అప్పారావు, నూకరాజు, జ్వాలాముకుంద లకు మొత్తం రూ.1,10,000/- ఆర్థిక సహాయంగా మంగళవారం అందజేశారు. సహాయాలను అందజేసిన వారిలో 1990సం., బ్యాచ్ మేట్స్ అనిల్, మిలటరీ నాయుడు, వెంకటేశ్వరరావు,సుబ్బరాజు, రమేష్, లక్ష్మణరావు, సింహాచలం, బాబురావు, రఘు, బీశెట్టి వెంకటేశ్వరరావు, నారాయణ, పూర్ణచంద్ర, నాయుడు, నర్సింగరావు తదితులున్నారు. చికిత్స పొందుతున్న అయా ఆసుపత్రులకు, డిశ్చార్జ్ అయ్యి ఇంటి వద్ద ఉన్న పోలీసు కుటుంబ సభ్యులను పరామర్శించి నగదు సాహాయాన్ని అందజేశారు.



## మన్యంలో దట్టమైన మంచు

దుంబ్రిగుడ, డిసెంబర్ 19 మేజర్‌న్యూస్: మండలంలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతుంది. గత నాలుగు రోజుల నుంచి మండలంలో దట్టమైన పొగ మంచు వేస్తుంది. ఉదయం తెల్లవార్లు నుంచి సుమారు 9 గంటల వరకు మంచు వేస్తుండడంతో వాహనాలు లైట్లు వేసుకొని ప్రయాణం సాగిస్తున్నారు. దట్టమైన మంచి కారణంగా చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో కాళ్ళు, చేతులు మంట పుట్టిస్తున్నాయి. దీంతో చలి తీవ్రతకు తట్టుకోవడానికి గిరిజనులు చలిమంటలను వేసుకుంటున్నారు.

## రేపు ఎం.అలమండలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు



దేవరాపల్లి, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్ : మండలంలోని ఎం.అలమండలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించనున్నట్లు వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షులు బూరె బాబురావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని సీఎం జగన్ జన్మదిన కేకును కట్ చేస్తారన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం బూడి చేతుల మీదుగా వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వైయస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి జయప్రదం చేయాలని బాబురావు కోరారు.

## కళ్యాణ మండపం ప్రహరీ అక్రమ తొలగింపు

### -అడ్డుకున్న టిడిపి నాయకులు



పరవాడ ,డిసెంబర్ 19 ,మేజర్ న్యూస్:గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టాల్సిన పాలకులే విధ్వంసాలకు పాల్పడుతూ ఉంటే ఎవరికి చెప్పుకోవాలి అంటూ గ్రామ టిడిపి నాయకులు ఆందోళన వ్యక్తం చేసిన సంఘటన మంగళవారం మండలంలో గల వెన్నెల పాలెం గ్రామంలో చోటుచేసుకుంది. దీనిపై టిడిపి నాయకులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .గ్రామంలో పలు పరిశ్రమల యొక్క సామాజిక అభివృద్ధి నిధులతో కోట్లాది రూపాయల ఖర్చుతో భారీ కళ్యాణ మండపాన్ని నిర్మించారని అయితే దాని ప్రహరీ గోడను అక్రమ తొలగింపుకు పాల్పడుతుండగా తాము అడ్డుకున్నామని తెలిపారు .సక్రమంగా ఉన్న రక్షణ గోడ తొలగింపు ప్రధాన గేట్లు తొలగింపు పై ఆందోళన వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడానికి ప్రయత్నిస్తున్న పంచాయతీ పాలకవర్గంపై చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను కోరుతున్నామని అన్నారు .వెన్నెల పాలెం ఏపీ కళ్యాణమండపం ఈ ప్రాంతంలోనే అత్యంత పెద్దదిగా అన్ని సౌకర్యాలతో కూడిన మండపం గా ప్రసిద్ధి చెందిందని అన్నారు. ఇంతటి ప్రాచుర్యం పొందిన కళ్యాణ మండపం ప్రధాన గేట్లు, ప్రహరీ విధ్వంసానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని తాము కోరుతున్నామని అన్నారు. కల్యాణ మండపం ప్రహరీ అక్రమ తొలగింపు పై వెన్నెల పాలెం పంచాయతీ కార్యదర్శి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి దృష్టికి తీసుకొని రాగా తాత్కాలికంగా పనులు నిలుపుదల చేయించారని తెలిపారు. గ్రామంలో అభివృద్ధి పనులు చేయించాల్సిన పాలకవర్గం విధ్వంసాలు మాని గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేయించారని తామంతా కోరుతున్నామని తెలిపారు.

# కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె



**పరవాడ డిసెంబర్ 19 మేజర్ న్యూస్:**నేటికీ 8వ రోజుకి అంగన్వాడీల సమ్మె, మంగళవారం వంట వార్పు తో నిరసన తో తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు నాయకులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కేంద్రమైన పరవాడలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం 26000 ఇవ్వాలని తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతాము అని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని అమలు చేయాలని అన్నారు. మెయిన్ సెంటర్ గా మార్చాలని మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలి. ఫ్రీ స్కూల్ బలోపేతం చేయాలి హెల్పర్లు ప్రమోషన్ లో నిబంధనలు రూపొందించాలని గని శెట్టి డిమాండ్ చేశారు .ప్రమోషన్ వయసు50 సంవత్సరాలు పెంచాలన్నారు. సర్వీస్ లో ఉండి చనిపోయిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం బీమా ఇవ్వాలి. వైయస్సార్ సంపూర్ణ మెను చార్జీలను పెంచాలి అన్నారు. అంగన్వాడీలకు గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలి ఎఫ్అర్ ఎస్ ను రద్దు చేయాలి 2017 టీఏ బిల్లులు ఇతర బకాయి బిల్లుల్ని వెంటనే చెల్లించాలి .ప్రభుత్వం వెంటనే చర్చలు చేసి సమస్య పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం చేస్తామని దీనికి రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత వహించాలని గని శెట్టి హెచ్చరించారు. వంట వార్పు కార్యక్రమంతో అంగన్వాడీలు పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు .తమ డిమాండ్లపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సిహెచ్ దేవి, జి అమ్మాజీ, అక్కమ్మ, ఎం రమణి, పార్వతి, కృష్ణవేణి, తదితరి పాల్గొన్నారు

## సమగ్ర శిక్ష ఉద్యోగుల పెన్ డౌన్ నిరసనకు

### ఉపాధ్యాయ సంఘాలు మద్దతు



దేవరాపల్లి, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్ : దేవరాపల్లి మండల విద్యాశాఖ సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన కార్యక్రమం మంగళవారం నాటికి నాలుగు రోజుకు చేరింది. ఈ నిరసనలో భాగంగా పెన్ డౌన్, మౌస్ డౌన్ చేస్తూ ప్లే కార్డులు ప్రదర్శిస్తూ స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్స్ ను పరిష్కరించకపోతే 20వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని ఒప్పంద ఉద్యోగులు హెచ్చరించారు. ఈ సమ్మెకు ఫ్యాప్టో యూనియన్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ వీరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. గత నాలుగు నెలలగా జీతాలు లేక కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నౌడు అప్పారావు, ఏపీటీఎఫ్ అధ్యక్షులు బోజంకి శ్రీను, ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. శ్యామ్,కొటాన రాంబాబు, యుటిఎఫ్ నాయకులు దొగ్గ శ్రీను, పెద్దాడ రమణ, ఎర్రయ్య దొరతో పాటు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 30 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం



**గాజువాక, డిసెంబర్ 19, మేజర్ న్యూస్:**72వ వార్డు మెహర్ నగర్ 80 ఫీట్ రోడ్ నుంచి మెహర్ నగర్ లో గల వినాయక టెంపుల్ వరకు ఉన్న మెయిన్ రోడ్డుకు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి , 72వ వార్డ్ ఇన్చార్జ్ సిరట్ల శ్రీనివాస్(వాసు)చొరవతో సుమారు 20 సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న రోడ్డు మంగళవారం నాడు 30 లక్షల రూపాయల వ్యయంతో పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు ఉరుకూటి అప్పారావు, వార్డు మహిళా ప్రెసిడెంట్ ధనలక్ష్మి, నాయకులు మరయు కాలనీ వాసులు రామకృష్ణ, శ్రీరాములు, సత్యనారాయణ, మల్లేశ్వరరావు, దుర్గారావు, ఈశ్వరరావు, క్రిష్ణారావు, జగదీష్, వర్క్ ఇన్స్పెక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జనప్రభంజనం ముందు అడ్డంకులు ఏమి కాదు

అనకాపల్లి, మేజర్ న్యూస్:తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం విజయోత్సవ సభకు అవరోధాలు కల్పించడానికి వైసిపి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తుందని అనకాపల్లి జిల్లాలో ఆర్టీసీ బస్సులను నమ్ముకోకుండా ప్రైవేటు వాహనాలు ఏర్పాటు చేసుకొని సభను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు సిద్ధమయ్యారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వం పై ఘాటుగా విమర్శించారు. స్థానిక రింగ్ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు అనకాపల్లి జిల్లాకు వందలాది ఆర్టీసీ బస్సులు కావాలని ఆర్టీసీ యాజమాన్యంతో మాట్లాడినప్పుడు స్పష్టమైన సమాధాన%శీ% ఇవ్వకుండా దాటవేశారని తెలుగుదేశం పార్టీ నాయకులు ఫోన్ లు ద్వారా గాని స్వయంగా గాని వెళ్ళినప్పటికీ అధికారులు లేరని దిగువ స్థాయి సిబ్బందితో సమాధానాలు చెప్పిస్తున్నారని నాగ జగదీశ్ అవేదన వ్యక్తపరిచారు. అదే వైసిపి ప్రభుత్వ సభలకు వైసిపి పార్టీ సభలకు బస్సులు కేటాయిస్తూ, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని,అదే విపక్షాల సభలకు బస్సులు ఇచ్చేందుకు ససేమీరా అంటున్నారన్నారు. నారా లోకేష్ పాదయాత్ర ముగింపు సభ కోసం ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండు ను కేటాయించ వలసిందిగా వి సి ని కోరగా వారు తిరస్కరించారని నాగ జగదీష్ అన్నారు. ల

జగన్ రెడ్డి సభలకు చెట్లు నరకడం, ప్రైవేటు పాఠశాలలకు సెలవులకు ప్రకటించడం వారి బస్సులను లాక్కుని నిర్బంధంగా స్కూల్ పిల్లల్ని తరలించడం ట్రాఫిక్ కి అంతరాయం కలిగించడం, రోడ్ రవాణా శాఖ అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారన్నారు. అదే తెలుగుదేశం సభలకు విద్యాసంస్థల యాజమాన్యం ఇవ్వడానికి సిద్ధపడిన ఆర్టిఓ అధికారులు జరిమానాలు విధిస్తామని ఇబ్బందులు కలుగజేస్తామని హెచ్చరిస్తున్నారని నాగ జగదీష్ అరోపించారు. అటు ఆర్టీసీ యాజమాన్యం ఇటు రవాణా శాఖ అధికారులు ఎన్ని నిర్బంధాలు పెట్టినా అరచేతిని అడ్డంపెట్టిన సూర్యకాంతిని ఆపలేనట్టుగానే తెలుగుదేశం ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని, ఏన్ని మార్గాలు ఉన్నాయో అన్ని మార్గాల ద్వారా తెలుగుదేశం జనసేన శ్రేణులు అక్కడికి చేరుకుని యువగళం ముగింపు సభ జయప్రదం చేస్తారని ఘంటా పదంగా నాగ జగదీష్ తెలిపారు. ఈ సమావేశంలో బీసీ పార్లమెంట్ అధ్యక్షులు గిరిజాల లక్ష్మణరావు,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాదంశెట్టి నీల బాబు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు, జనరల్ సెక్రెటరీ రేసుపూడి రమణ, బీసీ సెల్ పార్లమెంటు ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు, జిల్లా నోబుల్ టీచర్ గౌరవ అధ్యక్షులు కాంద్రేగుల సత్యనారాయణ , రేసుపూడి రమణ ,అడ్డు శంకర్రావు, మల్ల లోవకృష్ణ, విల్లూరి రమణబాబు,కోన శ్రీను, వేగి వెంకటరావు, బర్ల నాగరాజు ,పెంటకోట ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## ఉన్నత పాఠశాల తర్లువాడలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం

ఆనందపురం, డిసెంబర్ 19 మేజర్ న్యూస్ మంగళవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తర్లువాడలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించబడింది. దీనిలో మండలంలోని అన్ని ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ శ్రీమతి మజ్జి శారదా ప్రియాంక గ్రామ సర్పంచ్ బిఆర్బీ నాయుడు మాజీ సర్పంచ్ మజ్జి వెంకట్రావు బాలి అయ్యప్ప మండల విద్యాశాఖ అధికారి పద్మావతి మండల నోడల్ హెచ్ఎం ఆర్ సన్యాసిరావు పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి. జ్యోతి పాల్గొన్నారు. విద్యార్థి విభాగం నుండి బోయపాలెం పాఠశాల, గ్రూపు విభాగం నుండి ఆనందపురం పాఠశాల, ఉపాధ్యాయ విభాగం నుండి అనంతపురం పాఠశాల ఉపాధ్యాయులు పి రవి ప్రసాద్ జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.

# ఔషధ మొక్కలు నాటండి ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని కాపాడండి

## - పక్షులు గూళ్ళు పెట్టుకునే, పశు,పక్ష్యాదులకు ఆహారాన్ని ఇచ్చే మొక్కలు నాటండి
## - పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి కర్తవ్యం కావాలి- విద్యా సంస్థల్లో విద్యార్థులకు పర్యావరణం గురించి అవగాహన కల్పించాలి- ఎస్ దీపికా దాస్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఆళ్వార్ దాస్ విద్యా సంస్థలు

**విశాఖపట్నం,డిసెంబర్19, మేజర్న్యూస్:** ఔషధ మొక్కలు నాటండి ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని కాపాడండి అని ఆళ్వార్ దాస్ విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ దీపికా దాస్ కోరారు. టెక్ మహీంద్ర వాలంటరింగ్ డే సందర్భంగా న్యాయ విద్యా పరిషత్, సిమ్స్ , సి ఎం టి విద్యా సంస్థల్లో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్



జి ఒ సహకారం తో వంద మొక్కలు నాటారు. అనంతరం ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పక్షులు గూళ్ళు పెట్టుకునే, పశు, పక్ష్యాదులకు ఆహారాన్ని ఇచ్చే మొక్కలు నాటండి అని కోరారు. మనం పీల్చే గాలి, తాగే నీరు, నివశించే భూమి, తినే ఆహారం ఆరోగ్యవంతమైన వి గా ఉండాలని, ఇందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై కృషి చెయ్యాలి. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి కర్తవ్యం కావాలన్నారు. విద్యా సంస్థల్లో విద్యార్థులకు పర్యావరణం గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె పేర్కొన్నారు.టెక్ మహీంద్రా ప్రాజెక్టు మేనేజర్ లావణ్య మాట్లాడుతూ తమ సంస్థ సేవా కార్యక్రమాల రోజు సందర్భంగా మొక్కలు నాటడం, విభిన్న సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఇతరులకు సహకారం అందించాలని, పర్యావరణ పరిరక్షణకు నిరంతరం కృషి చెయ్యాలి అని పిలుపునిచ్చారు. సమాజానికి సేవలు అందించే విషయంలో తమ సంస్థ పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తోందని వివరించారు.సిమ్స్ ప్రిన్స్ పాల్ లారెన్స్



మాట్లాడుతూ తమ విద్యా సంస్థలో పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులకు నిరంతరం అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పెరుగుతున్న కర్బన ఉద్గారాలు, తగ్గుతున్న ప్రాణవాయువు (ఆక్సిజన్) భయానకంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థీ పర్యావరణ హితంగా జీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో న్యాయ విద్యా పరిషత్ ప్రిన్స్ పాల్ అలోక్, ఎస్ ఐ ఎం ఎస్ డైరెక్టర్ ప్రసాంత్, సి ఎం టి డైరెక్టర్ డి అర్చన, ఎన్ ఎస్ ఎస్ పిఒ సుధాకర్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, టెక్ మహీంద్రా ప్రతినిధి రమేష్ తదితరులు పాల్గొని మాట్లాడారు

## ఎంపీపీ గొర్లి సూరిబాబు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి అమర్‌నాథ్



**అనకాపల్లి రూరల్, డిసెంబర్ 19, మేజర్ న్యూస్:** అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు జన్మదిన వేడుకలు ఆయన స్వగ్రామమైన గోపాలపురంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ సూరిబాబు ప్రభుత్వ రాజకీయ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజల కష్ట సుఖాలను తెలుసుకుంటూ వారికి అండగా ఉంటున్నారని అన్నారు. ప్రజల మన్ననలు పొందిన సూరిబాబు రాజకీయంగా మరింత ఎదగాలని, అందరి తరపున ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, అధికారులు, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అపోలోలో అరుదైన శాస్త్ర చికిత్స

### - సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ అబ్దుల్ ఖాన్



**ఆరిలోవ, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ :** విశాఖ, ఆరిలోవ హెల్త్ సిటీలో గల అపోలో ఆసుపత్రిలో అరుదైన చాలా సున్నితమైన ఆర్థోపెడిక్ సర్జరీ ని సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్, హెచ్ ఓ డి డాక్టర్ అబ్దుల్ ఖాన్ ఇటీవల నిర్వహించారు.54 ఏళ్ల మగ రోగి 2 సంవత్సరాల నుండి మడమ వద్ద నొప్పి వాపుతో బాధపడుతున్నాడు. అతను విశ్రాంతి లేకుండా, అనాల్జెసిక్స్, బ్రేస్, ఫిజియోథెరపీ, స్టెరాయిడ్ ఇంజెక్షన్లను ప్రయత్నించారు . అతని ఎం ఆర్ ఐ స్కాన్ మడమ యొక్క హగ్లండ్స్ వైకల్యాన్ని నిర్ధారించింది. డాక్టర్ ఖాన్ థెరప్యూటిక్ హిండ్ ఫుట్ ఎండోస్కోపిక్ కాల్కానియోప్లాస్టీ చేశారు. రోగి బాగా కోలుకున్నాడు 24 గంటల్లో డిశ్చార్జ్ అయ్యాడు. ఇలాంటి విధానం మన ఏపీ రాష్ట్రంలో జరగడం ఇదే తొలిసారి.డిసెంబర్ 14 న లక్నోలో జరిగిన ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ వార్షిక సదస్సులో ప్రొఫెసర్ కె. టి ధోలాకియా సి ఎం ఈ లో డాక్టర్ ఖాన్ తన పరిశోధనలను సమర్పించారు.

# నా హామీల పై కార్యాచరణ పత్రం

### వీజేఎఫ్ అధ్యక్ష పదవి అభ్యర్థి డాక్టర్ ఎం ఆర్ ఎన్ వర్మ

**విశాఖపట్నం,డిసెంబర్19, మేజర్న్యూస్:**రానున్న వీజేఎఫ్ ఎన్నికల్లో అధ్యక్ష స్థానానికి పోటీ చేస్తున్న తనను ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని డా. ఎం. ఆర్. ఎన్ వర్మ కోరారు. తనను గెలిపిస్తే అత్యంత పారదర్శక పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. తన మేనిఫెస్టోను కార్యాచరణ పత్రం ( ప్రభుత్వ స్టాంప్ పేపర్) మీద వ్యక్తిగత పేరుతో ప్రతి ఒక్క సభ్యుడికి అందజేస్తానని తెలిపారు. మద్దిలపాలెం లో ఏర్పాటు చేసిన ప్రచార కార్యాలయంలో మంగళవారం జరిగిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధి తో పనిచేస్తానని పేర్కొన్నారు. 60 ఏళ్ళు పై బడిన పేద జర్నలిస్టులకు పెన్షన్ వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. ప్రతి నెలా కచ్చితమైన లెక్కలు చెబుతానని వర్మ స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రత, జర్నలిస్ట్ ల పిల్లల విద్యకు తాను ప్రాధాన్యత ను ఇస్తానని వర్మ తెలిపారు. వీజేఎఫ్ లో ప్రక్షాళన జరగాలని, మార్పు రావాలని కోరుకుంటున్న నేపథ్యంలో తనను గెలిపిస్తే సభ్యులు మెచ్చుకునేలా పనిచేస్తూ ఫుల్ టైమ్ సేవలు అందిస్తానని



పేర్కొన్నారు. వృత్తి నైపుణ్యం పెంచేందుకు సీనియర్ జర్నలిస్టులు, నిపుణులతో శిక్షణా తరగతులు నిర్వహిస్తా మన్నారు.డబ్బు సంపాదన, పదవుల్ని అడ్డం పెట్టుకుని రాజకీయం చేయడం తనకు తెలియదని, జర్నలిస్టుల సంక్షేమమే తన లక్ష్యమన్నారు. పారదర్శకతకు, జవాబుదారితనానికి కేరాఫ్ అడ్రస్ వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం ఉండేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు..

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే జగనన్న లక్ష్యం

### విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు...



**మర్రిపాలెం, డిసెంబర్ 19, మేజర్ న్యూస్:** వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ద్వార ఒక్కో కుటుంబానికి ఏకంగా రూ.25 లక్షల మేర ఉచిత వైద్య సేవలు, కేన్సర్ చికిత్సకూ పరిమితి లేకుండా వైద్యం అందించే విధముగా, ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధి 53వార్డు శివనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యు పి హెచ్ సి) లో లబ్ధిదారులకు అవగాహన కల్పించి, కొత్త ఫ్యూచర్స్ తో వచ్చిన ఆరోగ్య శ్రీ కార్డులు లబ్ధిదారులకు అందజేసారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె. కె రాజు, 53వార్డు కార్పొరేటర్ బర్కత్ ఆలీ తో కలిసి పాల్గొని అరోగ్య శ్రీ కార్డులను పలువురికి అందజేసారు. ఈ సందర్బంగా కే.కే రాజు మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్కరికి ఉచిత వైద్య సేవలు అందించాలని సదుద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వై యస్ జగన్మోహన్ రెడ్డి ఎంత ఖర్చైనా వెనకాడకుండా వైద్య సేవలు అందించే విధముగా ఈ మార్పులు తీసుకువచ్చారని అన్నారు. అంతేకాకుండా ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య సిబ్బంది మరింత అవగాహన కల్పిస్తూ కొత్త ఫీచర్లతో ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేస్తున్నారని, ప్రతీ కార్డులో క్యూఆర్ కోడ్తో పాటు లబ్దిదారుల కుటుంబ సభ్యుల వివరాలు పొందుపర్చారని అన్నారు. అంతేకాకుండా ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల్లో లబ్దిదారుడి ఆరోగ్య వివరాలతో ఐడీ నెంబర్ కూడా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఆర్.జి.వి క్రిష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, పార్టీ మండల అధ్యక్షులు అల్లు శంకరరావు, 53వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి, సిఎంహెచ్వో సునీల్, పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారావు మాస్టర్, డైరెక్టర్ ఐ.రవి కుమార్, జెసిఎస్ మండల అధ్యక్షులు అమర్ రెడ్డి, 53వార్డు నాయకులు షేక్ బాబ్జి, సదరం జ్ఞానేశ్, హనుమంతు, జోష్న, అన్సర్ వల్లి, సత్యారావు, అలి, రామారావు, రామశాస్త్రి, బాలాజీ, రామలక్ష్మి, సచివాలయ సిబ్బంది, వాలెంటిర్లు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 26 ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్‌లో పాల్గొన్న- కె.కె రాజు



**అక్కయ్యపాలెం, డిసెంబర్ 19, మేజర్న్యూస్:**విశాఖపట్నం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, కంచరపాలెం ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఉన్న ప్రభుత్వ మరియు ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థినీ మరియు విద్యార్థులకు డిసెంబర్ 19 నుండి 21 వరకు మూడు రోజులపాటు పాలిటెక్నిక్ కళాశాలలో 26%ష్ట% ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ %ఁ% గేమ్స్ మీట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘువర్మ చైర్మన్ శ్రీమతి చొక్కాకుల లక్ష్మీ వెంకటరావు ,బొడ్డేటి కాశీవిశ్వనాద్ ,డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్,పార్టీ మండల అధ్యక్షులు అల్లు శంకరరావు,అల్పా కృష్ణ,కెమికల్ ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.వి రమణ,ఉపాధ్యాయులు, క్రీడాకారులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 11వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణానికి నగర మేయర్ శంకుస్థాపన



**ఆరిలోవ, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ :** వార్డులోని ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించడమే ప్రథమ కర్తవ్యం అని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె రెండవ జోన్ 11వ వార్డు పరిధి ఆరిలోవలోని పార్వతి నగర్ లో జీవీఎంసీ నిధులతో సుమారు రూ .20 లక్షల వ్యయంతో సిసి రోడ్ల, కాలువలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో ప్రతి వార్డును ఒక మోడల్ వార్డుగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే వార్డులో కోట్లాది రూపాయలతో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో విశాఖ నగరాన్ని మరింత సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ కార్యక్రమం పేదవానికి అందేలా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజలకు కనీస అవసరాలు అయినా విద్యుత్తు, తాగునీరు, వైద్యం అందించడం జరుగుతుందని మేయర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు సత్యనారాయణ, 11 వార్డు బీసీ సెల్ వార్డు అధ్యక్షులు బోని శ్రీనివాసరావు, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, ఇతర వైఎస్సార్సీపీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బాడీ బిల్డింగ్ లో గోల్డ్ మెడల్ సాధించిన పవనకు మేయర్ అభినందనలు

**ఆరిలోవ, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ :** క్రీడల్లో విశాఖ నగరానికి మంచి కీర్తి సాధించి పెట్టిన కె పవన్ ను నగర మేయర్ గొలగాని కుమారి అభినందించారు. సౌత్ గోవాలో ఈనెల 8 నుండి 10వ తేదీ వరకు జరిగిన ఐసిఎన్ ఆల్ ఇండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన 11 వ వార్డు, ఆరిలోవ, శ్రీకాంత్ నగరకు చెందిన కే. పవన్ ను తమ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆమె అభినందించారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో రాణించి విశాఖ కీర్తన ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెస్తున్నారని అందుకు ఎంతో సంతోషమని మేయర్ తెలిపారు. ఇండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో క్లాసికల్ ఫిట్నెస్ లో పవన్ ఒక గోల్డ్ మెడల్, రెండు సిల్వర్ సాధించారని ఆమె తెలిపారు. క్రీడా పోటీలకు ప్రోత్సహించిన తమ తల్లిదండ్రులు వెంకటేష్( బన్ను ), ఆదిలక్ష్మి ను అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్రీడలకు ఎంతో ప్రాధాన్యతిస్తున్నారని ప్రతి పాఠశాలలో క్రీడల కొరకు ప్రత్యేక వసతులు, మౌలిక



సదుపాయాలు, ఆటవస్తులు కల్పించడం కల్పించారని తెలిపారు. అలాగే విశాఖ నగరానికి చెందిన ఎంతోమంది క్రీడాకారులు క్రీడల్లో రాణించి విశాఖ నగరానికి మంచి కీర్తి తీసుకువచ్చారని, అందుకు వారందరిని నగర మేయరుగా అభినందించడం జరుగుతుందని తెలిపారు.

# ఈఎస్ఐ ఆసుపత్రి పనులను



**గాజువాక, డిసెంబర్ 19, మేజర్ న్యూస్:**గాజువాక నియోజకవర్గ పరిధిలోని షీలానగర్ లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణ పనులను భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పరిశీలించారు.సుమారు 384 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి గుత్తేదారు సంస్థ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆమెకు వివరించారు.400 పడకలు,విశాలమైన వాతావరణం,అండర్ గ్రౌండ్ మార్చురీ,పార్కింగ్,విజిటర్స్ హాలు తదితర నిర్మాణాలకు సంబంధించి వివరాలను తెలియజేసారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్,జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర,కాశీ విశ్వనాథ్,గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు,కో కన్వీనర్ సోంబాబు,వార్డు అధ్యక్షుడు శ్రీనివాస్,సురేంద్ర, రోహిణి,కట్టా పద్మ,భువనేశ్వరి ,రమణ,శ్రీరామమూర్తి ,జిసి.నాయుడు, మోహనరావు , సురేష్ పేర్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో సిసి రోడ్ల నిర్మాణానికి నగర మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం, డిసెంబర్ 19, మేజర్న్యూస్:** జివిఎంసి పరిధిలో గల వార్డులలో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించడమే ప్రథమ కర్తవ్యంగా జివిఎంసి పలు అభివృద్ధి పనులు చేపడుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె రెండవ జోన్ 11వ వార్డు పరిధి పార్వతి నగర్ లో జివిఎంసి నిధులతో సుమారు రూ.20 లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో ప్రతి వార్డును ఒక మోడల్ వార్డుగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే వార్డులో కోట్లాది రూపాయలతో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో విశాఖ నగరాన్ని మరింత సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టామని ఆమె తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ కార్యక్రమం పేదవానికి అందేలా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజలకు కనీస అవసరాలు అయినా విద్యుత్తు, తాగునీరు, వైద్యం అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా మేయర్ తెలిపారుఈ కార్యక్రమంలో జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు, ఇతర వైఎస్సార్సీపీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో చెరువులను అభివృద్ధి పరచి సుందరంగా తీర్చిదిద్దండి

### - జీవీఎంసీ కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ



**విశాఖపట్నం, డిసెంబర్ 19, మేజర్న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో అమృత 2.0 పథకం కింద చేపట్టిన చెరువుల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ అన్నారు. మంగళవారం ఆయన జోన్-6 లంకెలపాలెం నేషనల్ హైవే కి అనుకొని ఉన్న చెరువు అభివృద్ధి పనులను పర్యవేక్షక ఇంజనీర్ కె.వి.ఎన్.రవి, జోనల్ కమీషనర్ సింహాచలంతో కలిసి పరిశీలించారు.ముందుగా కమిషనర్ మాట్లాడుతూ లంకెలపాలెం వద్ద నేషనల్ హైవే కి ఆనుకొని ఉన్న చెరువు అభివృద్ధి పనులు ఎందువలన ఆగినవని ఆరా తీశారు. నగరంలో ప్రజల ఆరోగ్యం, ఆహ్లాద రీత్యా నగరంలో గల పది చెరువులను అమృత్ 2.0 పథకం కింద అభివృద్ధి పరచి సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఈ చెరువుల అభివృద్ధి అర్బన్ గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించబడినవని అన్నారు. లంకెలపాలెం చెరువు చుట్టూ రక్షణ గోడ, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఎక్విప్మెంట్, చిల్డ్రన్ ప్లే ఏరియా, ఎదురుగా ఉన్న కొండ ప్రదేశం నుంచి వచ్చే వర్షపు నీరు ఈ చెరువులోకి వచ్చేటట్లు ఏర్పాట్లు చేయాలని, ప్రజల ఆహ్లాద వాతావరణానికి కావలసిన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్ది డిసెంబర్ నెలాఖరు నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పర్యవేక్షక ఇంజనీర్ రవిని, జోనల్ కమిషనర్ సింహాచలంను కమిషనర్ ఆదేశించారు. ఈ చెరువుల అభివృద్ధి పనులు చేపట్టిన పలు గుత్తేదారులతో సంప్రదించి త్వరితగతిన పనులను పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ ఎస్.ఇ. రవిని ఆదేశించారు.అనంతరం లంకెలపాలెం చెరువు నేషనల్ హైవేనకు ఆనుకొని ఉన్నందున ప్రజల ఆహ్లాదానికి, వ్యాయామలకు అందుబాటులో ఉంటుందని ఈ చెరువును త్వరితగతిన అభివృద్ధి చేసే అందంగా తీర్చిదిద్దాలని 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు కమిషనర్ ను కోరగా, తప్పకుండా అతి త్వరలో వీటిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని కమిషనర్ కార్పొరేటర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, ఏసిపి రామలింగేశ్వర రెడ్డి, ఏ.ఎం.ఓ.హెచ్. డాక్టర్ కిరణ్ కుమార్, టిపిఓ రేవతి తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 20 నుండి ఎస్.ఎస్.ఎ.కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు సమ్మె



పద్మనాభం,డిసెంబర్19,మేజర్ న్యూస్: తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20వతేదీ నుండి ఎస్.ఎస్.ఎ.కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఇద్యోగులు సమ్మె చేయనున్నట్లు ఈ ఉద్యోగుల జిల్లా జె.ఎ.సి.కమిటీ ప్రతినిధులు మంగళవారం మండల విద్యాశాఖ అధికారులకు సమ్మె నోటీసును అందజేశారు.ఈ మేరకు ఆయా శాఖ ఉద్యోగులు మండల విద్యాశాఖ కార్యాలయం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంనకు మండల ఎపిటిఎఫ్,ఎపియుఎస్,ఎస్.టి.యు, యుటిఎఫ్,పి.ఆర్.టి.యు.సంఘాల నాయకులు హాజరై ఈ సమ్మెకు తమ మద్దతు పలికారు. ఎస్.ఎస్.ఎ.ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేసారు. అయితే తమకు రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భద్రత తక్షణమే గ్రాస్ పే అమలు,పదవీ విరమణ వయస్సు 62 కి పెంచాలని, మరణించిన ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలని తదితర డిమాండ్లును పరిష్కరించాలని ఆయా శాఖ ఉద్యోగులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.ఎ.ఉద్యోగులు కొండమ్మ, గౌరి, రమణ, రవి, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు చంటి, సన్యాసిరావు,పద్దరాజు, అరుణకుమార్, వి.రామారావు, కె.మురళి పాల్గొన్నారు.

## స్కోడా ఆటో జనవరి నుంచి రెండు శాతం పెంపు

విశాఖపట్నం డిసెంబర్19 మేజర్ న్యూస్ ,: స్కోడా ఆటో ఇండియా జనవరి ఒకటి నుంచి రెండు శాతం ధరలను పెంపు అమలులోకి వస్తుందని ఆసంస్థ మీడియా విభాగం ఒ క ప్రకటనలో తెలిపింది. పెరుగుతున్న ఇన్ పుట్ ఖర్చుల కారణంగా ధరలు పెంచుతున్నట్లు సంస్థ ప్రకటించిందన్నారు. ఎక్స్ షోరూమ్ ధరపై దాదాపు రెండు శాతం అధికంగా ఉంటుం దన్నారు. స్కోడా ఆటో ఇండియా వాహనాలపై ప్ర భావం చూపుతుందన్నారు. కుషాక్ ఎస్ యూవీ, స్లావియా సెడాన్ కోడియాక్, లగ్జరీ ఫోర్ ఇంటూ ఫోర్ సరఫరా ఇన్ పుట్ నిర్వహణ ఖర్చులు పెరగడం వల్ల ధరల సవరణ జరిగిందని స్కోడా ఆటో ఇండియా జులై 2021 లో భారతదేశం కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన ఆల్ న్యూ ఎంక్యూబి ఎ జి ఇన్ ప్లాట్ఫామ్ ఆధారంగా కొత్త కుషాక్ను పరిచయం చేసిం దన్నారు. అదే ప్లాట్ఫామ్ ఆధారంగా ఏప్రిల్ 2022 లో స్లావియా సెడాన్ ను ప్రవేశపెట్టిందిని, రెండు కార్లు ఇప్పుడు జిసిసి, ఇతర రైట్ హ్యాండ్ మార్కెట్లకు ఎగుమతి చేయబడ్డాయని 2024 లో వి యత్నాం లోకి కంపెనీ ప్రవేశానికి నాయకత్వం వహించబోతున్నాయన్నారు.

# వార్డుల అభివృద్దే ప్రధాన లక్ష్యం

### - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

**అక్కయ్యపాలెం, డిసెంబర్ 19, మేజర్న్యూస్:** వార్డుల అభివృద్దే ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి పరచే కార్యక్రమాలు నగరంలో చేపట్టడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె మూడవ జోన్ 26వ వార్డు పరిధిలోని రామకృష్ణ నగర్, లలిత నగర్ తదితర ప్రాంతాలలో జివిఎంసి నిధులతో సుమారు రూ.75.10 లక్షల వ్యయంతో సిసి కాలువలు నిర్మాణానికి నెట్ కేప్ చైర్మన్ మరియు ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, వార్డ్ కార్పొరేటర్ ముక్కా శ్రావణి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో ప్రతి వార్డును అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. నగర అభివృద్దే ప్రధాన లక్ష్యంగా, ఇప్పటికే వార్డులో కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్లు, కాలువలు, సామాజిక భవనాలు తో పాటు పార్కులు, కూడళ్ళ అభివృద్ధి మొదలైన పనులు చేపట్టడమైనదని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధనకు రోజు రోజుకు అభివృద్ధి



చెందుతున్న విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో 26వ వార్డును మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జివిఎంసి కార్యనిర్వాహక ఇంజనీరు రత్నాకర్ రెడ్డి, ఉపకార్యనిర్వాహక ఇంజనీరు శ్రీనివాసరాజు, ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

